

మహిళలకు ప్రమీదలు అందిస్తున్న మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ

## మున్సిపాలిటీలో 'స్వచ్ఛ దివాళీ.. శుభ్ దివాళీ'..

డోర్నకల్, నవంబర్ 9: మండల కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో దీపావళి పండుగ సందర్భంగా 'స్వచ్ఛ దివాళీ.. శుభ్ దివాళీ' కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో మెప్మా సిబ్బంది సహకారంతో ప్రమీదల కౌంటర్ ఏర్పాటు చేసి మహిళలకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దీపావళిని ప్రజలు సుఖ సంతోషాలతో జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ బాబు, హెల్త్ అసిస్టెంట్ అహ్మద్, జూనియర్ అసిస్టెంట్స్ శ్రీలక్ష్మి, సుజాత, మహేశ్వర్, వెంకటేశ్వర్లు, సిబ్బంది కిశోర్ పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహన తనిఖీలు



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

డోర్నకల్, నవంబర్ 9: ఎన్నికల కోడ్ దృష్ట్యా డోర్నకల్ ఎస్సీ, బీసీ కాలనీలో ఎస్ఎస్‌టీ చెక్‌పోస్టు, ముల్కలపల్లి చెక్‌పోస్టు వద్ద గురువారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ప్రతి వాహనం వివరాలు రికార్డులో నమోదు చేసుకున్నారు. చెక్ పోస్టు సిబ్బంది పాల్గొన్నారు.

## కొందరు వ్యక్తుల అకౌంట్‌లోకి భారీ ఎత్తున నగదు బదిలీ..!

డోర్నకల్, నవంబర్ 9: హైదరాబాద్‌లోని ఓ బ్యాంకు నుంచి మండలంలోని కొందరు వ్యక్తుల అకౌంట్‌లోకి భారీ ఎత్తున నగదు బదిలీ చేసినట్లు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఒక్కొక్కరి ఖాతాలో సుమారుగా రూ.5లక్షల నుంచి రూ.7లక్షల వరకు నగదు బదిలీ జరిగినట్లు తెలిసింది. ఈ విషయంపై డోర్నకల్ సీఐ ఉపేందర్‌రావును వివరణ కోరగా.. అనుమానితుల అకౌంట్లను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. బొడ్రాయి తండాకు చెందిన టీ రామ్మూర్తి అకౌంట్‌లో రూ.7లక్షలు బదిలీ అయినట్లు గుర్తించి అతడిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మిగతా వారి సమాచారం సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు.

# బీఆర్‌ఎస్‌తోనే పేదల జీవితాల్లో వెలుగులు

- తండాలు, గూడేలను పంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే..
- గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి
- అభివృద్ధి, పథకాలే శ్రీరామ రక్ష
- బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం
- ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు
- జోరుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం



నర్సింహులపేట: జయపురంలో కరపత్రాలు అందించి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నర్సింహులపేట, నవంబర్ 9: బీఆర్‌ఎస్ పార్టీతోనే పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని, పార్టీ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులు, కార్యకర్తలు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని జయపురం, పడమటిగూడెం, దుబ్బతండా, రామన్నగూడెం గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి మ్యానిఫెస్టోలోని పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ గెలిస్తే మరిన్ని పథకాలు అందుతాయని, రైతు సంక్షేమం కోసం గతంలో ఏ ప్రభుత్వం పని చేయలేదన్నారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా ఉందన్నారు. రెడ్యానాయక్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నారని, సీఎం కేసీఆర్ తండాలను పంచాయతీలుగా చేసి పాలన సులభతరం చేశారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీలు యాకన్న, నర్సయ్య, మధురెడ్డి, వెంకన్న, నర్సిహారెడ్డి, భిక్షం, వెంకట్‌రెడ్డి, శ్రీశైలం, లింగారెడ్డి, అశోక్‌రెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం

డోర్నకల్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం ఖాయమని పార్టీ అమ్మపాలెం గ్రామ అధ్యక్షుడు శేఖర్ అన్నారు. గురువారం గ్రామంలో ఎన్నికల మ్యానిఫెస్టో వివరిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. ప్రతి గడపకూ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ధరంసోత్ రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సోలేటి కృష్ణమూర్తి, నాయకులు ధరంసోత్ శంకర్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

### రెడ్యానాయక్ గెలుపుతోనే మరింత అభివృద్ధి

కురవి: బీఆర్‌ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్ గెలుపుతోనే నియోజకవర్గంలోని గ్రామాలు మరింత అభివృద్ధి సాధిస్తాయని పార్టీ నల్లెల్ల గ్రామ అధ్యక్షుడు నిమ్మలగంటి కృష్ణమూర్తి అన్నారు. గురువారం గ్రామంలో రెడ్యానాయక్ గెలుపు కోరుతూ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొమ్మిదేళ్లలో జరిగిన అభివృద్ధితోపాటు ప్రతి ఇంటికీ అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంబటి శ్రీనివాస్, రైతుబంధు సమితి గ్రామ కోఆర్డినేటర్ మంచిప్రోలు చంద్రారెడ్డి, మైనార్టీ మండల అధ్యక్షుడు ముస్తఫా, అంబటి మల్లికార్జున్, వార్డు సభ్యులు సత్తిరెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కురవి: నల్లెల్లలో మ్యానిఫెస్టోతో ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు



డోర్నకల్: అమ్మపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

# కేసీఆర్ పాలనలోనే ముస్లింల అభివృద్ధి

- కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను గెలిపించాలి
- బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ లతీఫ్



ఎన్నికల ప్రచారం చేస్తున్న లతీఫ్, పార్టీ శ్రేణులు

మరిపెడ, నవంబర్ 9: తెలంగాణ ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ ముస్లింల సంక్షేమానికి కృషి చేశారని బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ లతీఫ్ అన్నారు. గురువారం మున్సిపల్ కేంద్రంలో పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ గెలుపు కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్వరాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ముస్లింలకు సముచిత గుర్తింపు కల్పించిందన్నారు. కాంగ్రెస్ పదేళ్లలో ముస్లింల సంక్షేమానికి రూ.900కోట్లు ఖర్చు చేస్తే, సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్లలోనే రూ.12వేల కోట్లు ఖర్చు చేశారన్నారు. షాదీముబారక్, మైనార్టీ గురుకులాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు బంగారు భవిష్యత్‌కు బాట లు వేసిందన్నారు. మరిపెడలో షాదీఖాన నిర్మాణం కోసం రూ.2కోట్ల విలువైన 20 గుంటల భూమిని ఎమ్మెల్యే రెడ్యానాయక్ కేటాయించినట్లు పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్ ప్రభుత్వం రుణం తీర్చుకుంటామని వారు హామీ ఇచ్చారు. 5వ వార్డు అధ్యక్షుడు కేలోత్ వస్రంనాయక్, మహ్మద్ జహంగీర్, మహ్మద్ జ బ్బార్, యాకూబ్ జానీ, బాషిద్ ఖాన్, ఖాజా పాషా, సయ్యద్ అవేజ్, వాజిద్, రహీం, రశీద్, సర్వర్, అఫ్రోజ్ పాల్గొన్నారు.

### వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

డోర్నకల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ భారీ మెజార్టీతో గెలువాలని కోరుతూ మున్సిపల్ కేంద్రంలోని మాకుల వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం ఎంపీపీ గుగులోత్ అరుణా రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీంద్ర నాయక్, మాజీ జడ్పీటీసీ గుడిపూడి మంజులా నవీన్, డీఎస్ నిత్యమ్మ, సుష్మమ్మ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్యానాయక్‌తోనే నియోజకవర్గ సమగ్రాభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే రెడ్యాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



మాకుల ఆలయంలో పూజలు చేస్తున్న ప్రజా ప్రతినిధులు, నాయకులు

# రైతుల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి

మరిపెడ, నవంబర్ 9: స్వరాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టి వ్యవసాయాన్ని పండుగలా చేశారని, రైతులు, కూలీలకు చేతినిండా పని దొరుకుతున్నదని మాజీ జడ్పీటీసీ గుడిపూడి మంజులా నవీన్ అన్నారు. గురువారం ఎల్లంపేట గ్రామంలో రైతులు, పత్తి చేలల్లో కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. సీఎం కేసీఆర్ పాలనలో రైతులకు మేలు జరిగిందన్నారు. సమైక్య పాలనలో సాగునీరు లేక పొలాలు బీళ్లుగా మారాయని, మహిళలు తాగునీటి కోసం మైళ్ల దూరం వెళ్లి తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. కానీ నేడు స్వరాష్ట్రంలో సురక్షితమైన భగీరథ నీళ్లు ఇంటింటికీ అందుతున్నట్లు తెలిపారు. గోదావరి జలాలు గ్రామాలకు పారి పంటలు సాగులోకి వచ్చాయన్నారు. దీంతో సాగురంగంతో పాటు కులవృత్తిదారులు, వ్యవసాయ కూలీలకు సైతం గ్రామాల్లోనే పనులు దొరుకుతున్నట్లు వివరించారు. నిత్యం అందుబాటులో ఉండి ప్రజాసేవే లక్ష్యంగా పని చేస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూరాకుమారి, నాయకులు పాల్గొన్నారు.



ఎల్లంపేటలో పత్తి ఏరే కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న మహిళా నాయకులు

### మరిపెడలో నాలుగు నామినేషన్లు

మరిపెడ, నవంబర్ 9: డోర్నకల్ నియోజకవర్గ కేంద్రమైన మరిపెడ ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో గురువారం నలుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆర్వో నరసింహారావు తెలిపారు. స్వతంత్ర్య అభ్యర్థిగా బదావత్ రాజేశ్, కాంగ్రెస్ అభ్యర్థులుగా జాటోత్ రాంచంద్రుడు, పోరిక ప్రమీల, బీఎస్పీ అభ్యర్థిగా గుగులోత్ పార్వతి నామినేషన్లను దాఖలు చేశారు.